## మైత్రి ట్రాన్స్‌క్లినిక్‌ను ట్రాన్స్‌జెండర్లు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను ట్రాన్స్‌జెండర్‌లు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ట్రాన్స్‌జెండర్‌ల కోసం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మైత్రి క్లినిక్స్‌లను ఈనెల 2వ తేదీన ప్రారంభించింది. దీనిలో భాగంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్లు ఏమైనా ఆరోగ్య సమస్యలుంటే ఈ మైత్రి క్లినిక్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి ఫ్లోరెన్స్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్, సీడీపీవో రమాదేవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ చింతకింది రాజు, సదానందం, మైత్రి ట్రాన్స్ క్లినిక్ నర్సింగ్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 06 డిసెంబరు, 2024 | పేజీలు : 07


# ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, ఒక టీవీ, ఫోన్, ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలోని కాటారం ఏరియాలో రాత్రి ఇండ్లకు కన్నాలు వేసి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకొని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ కిరణ్ కరే తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నేరాలు, బైక్ దొంగతలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుండి బంగారం, వెండి ఆభరణాలు, బైక్‌లు, ఎల్ఈడి టీవీ, సెల్ ఫోన్ వీటి మొత్తం విలువ రూ.20,05,800/ (ఇరవై లక్షల ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు) స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా నిందితుల అరెస్టు చేసిన నిందితుల వివరములు ఇలా ఉన్నాయి. A 1) తాటికొండ స్వామి చరణ్ మున్నా మంచిర్యాల గాంధీ నగర్ కు చెందిన వాడని, A2) కురాసేనగా ఈశ్వర్ (19) ఆసిఫాబాద్ జిల్లా కాగా A3) పనేం రాజేశ్ (28) నివాసం సిరోంచ, గడ్చిరోలి, మహారాష్ట్ర, ప్రస్తుత నివాసం, రాజీవ్ నగర్, మంచిర్యాల, ఈ ముగ్గురి నిందితుల నుండి1) బంగారంఆభరణాలు17.3 తులలు (పదమూడు లక్షల యనభై నాలుగు వేల రూపాయలు) 2) వెండి ఆభరణాలు 83 తులలు 3) బైక్ 6 4) LED TV,1 5) సెల్ ఫోన్ 1 మొత్తం విలువ 20,05800/ ఉంటుందని పేర్కొన్నారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో అక్టోబర్ 27న రాత్రి సమయంలో దొంగతనం జరగగా, బాధితుల ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసి, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి సిఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో మూడు టీములుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, గంగారం ఎక్స్ రోడ్ వద్ద గల సిసి పుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. నిందితులు మహారాష్ట్రలోని చంద్రాపూర్ దగ్గర రాజురా గ్రామం, ఘనపురం మండలంలోని చెల్పూర్, కొయ్యూర్ గ్రామం, హన్మకొండ సుబేదారి, మంథనిలోని గుంజపడుగు, పసరా, కాటారం, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ దొంగతనాలకు పాల్పడి, బంగారు,వెండి ఆభరణాలను, మోటర్ సైకిల్ల ను రాత్రి పూట దొంగిలించేవారని, దొంగిలించిన సొత్తును అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారన్నారు. కాటారం మండలం శంకరంపల్లి లో దొంగతనం చేసిన సొత్తును, చోరీ చేసిన రెండు బైక్ లపై ముగ్గురు నిందితులు ములుగు జిల్లా పస్రాలో దొంగిలించిన సొత్తు, బైక్ లు అమ్మడానికి వెళుతుండగా కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్, సిబ్బంది ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పై ముగ్గురు నిందితులు పట్టుబడ్డారని ఎస్పీ తెలిపారు. వీరిని విచారించగా వారు ఇంతకు ముందు చేసిన దొంగతములను ఒప్పుకున్నారని అన్నారు. మహారాష్ట్రలో రాజరా లో హోండా షైన్ బైక్ , ఘనపురంలోని చెల్పూర్ లో యమహా ఆర్ఎక్స్100 బైక్ , కొయ్యూర్ గ్రామం లో హీరో గ్లామర్ బైక్, హనుమకొండలో అదాలత్ డీ మార్ట్ ఎదురుగా ఒక షాప్ ముందు పార్క్ చేసిన కొత్త స్ప్లెండర్ బైక్, మంథనిలో గుంజపడుగు గ్రామంలో ఇంటి ముందు ఉన్న పల్సర్ బైక్‌ను, కాటారం మండలం శంకరం పల్లి లో దొంగిలించిన ఎల్ఈడి టీవీని ఒకదాని వెనుక ఒకటినిని దొంగిలించి మంచిర్యాలలోని నిందితుడైన స్వామి చరణ్ ఇంటి వద్ద దాచి పెట్టగా,కాటారం పోలీసులు, పైన తెలిపిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పై నిందితులపై గతంలో పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, నేరాలనియంత్రంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కేసు చేధనలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ నాగార్జున రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై కాటారం ఎస్సై అభినవ్, అడివి ముత్తారం ఎస్సై మహేందర్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ రాజకుమార్, సిబ్బంది శీను, లక్ష్మిరాజ్, హరి, హరీష్, ప్రసాద్, జగన్, లవన్, ఐటీ కోర్ వేణు, హోంగార్డులు తిరుపతి హోంగార్డు రాజయ్య, ఐటీ కారు వేణు, హోంగార్డు రాజయ్యను ఎస్పి అభినందించి, నగదు అందించారు.



# అన్ని రంగాల్లో సత్తా చాటాలి

## ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





ప్రజాపక్షం/గజ్వేల్: సమాజంలో మున్నూరు కాపులు అన్ని రంగాల్లో సత్తా చాటాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి వివిజె గార్డెన్స్ లో గురువారం నిర్వహించిన మున్నూరు కాపు మహిళా మాక్స్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదగాలని ఇందుకు తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. మున్నూరు కాపులు ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే మధ్య దళారుల చేతిలో మోసపోతున్నట్లు చెప్పారు. పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని చెప్పారు. మున్నూరు కాపులు పరస్పర సహాయ వినియోగదారుల సహకార సంఘం ఏర్పాటు చేసుకోవడం హర్షించదగ్గ విషయమని, ఈ సంస్థ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ ఉన్నత కార్య నిర్వాహణ అధికారి పురుషోత్తమ రావు అధ్యక్షత వహించగా, ఈ సమావేశములో సంస్థ వెబ్ సైట్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. డైరెక్టర్లతో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ ప్రమాణ స్వీకారం చేయించగా, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత డైరెక్టర్లకు గెలుపు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు జగతి, బండి పద్మ, గాలి అనిల్ కుమార్, సుంకరి బాల కిషన్ రావు, రౌతు కనకయ్య, మీసాల చంద్రయ్య, తుడి ప్రవీణ్, అనిల్ లవంగాల, ఊస రఘు, డాక్టర్ పిఎల్ఎన్, కల్లూరి హరి కృష్ణ, ఎర్ర నాగేంద్ర బాబు, దుర్గం రవీందర్, ఆకుల రజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కేంద్ర బృంద పర్యటన



ప్రజాపక్షం/నెక్కొండ: సెప్టెంబర్, అక్టోబర్ లలో కురిసిన భారీ వర్షాల తో మండలంలో నష్టపోయిన పంటలు, రోడ్లు, చేపల చెరువుల, నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం గురువారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వెంకటాపురం, నెక్కొండ, చిన్న కొరుపోలు, సూరిపల్లి, తదితర గ్రామాలలోని రోడ్లను, తెగిపోయిన కల్వర్టును, చేపల చెరువులను, పరిశీలించారు. ఈ బృందం వెంట రాష్ట్ర మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు భవనాలు శాఖ, పిఆర్ శాఖ, రెవెన్యూ శాఖ, తదితర శాఖల అధికారులు ఆయా గ్రామాలలోని నష్టాలను చూపించారు. పంట నష్టం, రోడ్ల నష్టం, కల్వర్టుల నష్టం, చేప పిల్లల నష్టాన్ని, అంచనా వేసి ఓ నివేదికను ఉన్నత అధికారులకు ఇవ్వనున్నట్లు కేంద్ర బృందం అధికారులు తెలిపారు. వీరి వెంట తహసిల్దార్ వేముల రాజకుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు



**ప్రజాపక్షం/టేక్మాల్ :** మెదక్ జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు, గురువారం గురువారం ,బొడ్మట్ పల్లి, పల్వంచ గ్రామాల్లో ప్రజా పాలనా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం గడచిన సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన హామీలను పాటల రూపంలో కళాకారులు ప్రదర్శించారు. ప్రజల్లో అవగాహన పెంచే విధంగా, రాబోయే రోజుల్లో అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి కూడా వివరణాత్మకంగా పాటల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు యెల్ల సిద్ధులు, కారంగుల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని 34వ డివిజన్ శివనగర్‌లో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు, డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజినీర్, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమగ్ర అభి-వృద్ధికి ప్రోత్సహించాలి

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంఈఓ ఈసరి రవీందర్ అన్నారు. వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని హసన్ పర్తి మండలం 66వ డివిజన్‌లో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని హసన్ పర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు పరుగు పందెం, కుర్చీ పరుగు,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందచేసినారు. మిగతా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులందరికీ బహుమతులను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎంఈఓ ఈసరి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాలు పంపిణీ , రవాణా భత్యం ,ఎస్కార్ట్ అలవెన్స్ లపై వివరించారు. వైకల్యాలు రావడానికి గల కారణాలను తెలుపుతూ వాటి నివారణ మార్గాలను సూచించారు. కావున ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడకుండా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ ,బిల్లా మహేందర్ ,వాసుదేవ రెడ్డి ,ఐఈఆర్పీలు రాములు, వీరాస్వామి, మమత ,సిఆర్పీలు రమేష్, నాగరాజు, రజని, రాజకుమార్ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, మెసెంజర్ భార్గవి, శ్రవణ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## క్రీడలతో మానసికోల్లాసం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌తో కలిసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కలెక్టర్ క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి అలరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గురువారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని



ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. సిఎం కప్ పోటీలు గ్రామ పంచాయతీల పరిధిలో 7, 8వ తేదీలలో మండల పరిధిలో 10 నుండి 12 వరకు జిల్లా పరిధిలో 16 నుండి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎం కప్ 2024లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండారుపల్లిలో కబడ్డీ, ఏటూరు నాగారంలో హ్యాండ్‌బాల్ క్రీడల్లో తంగేడు మైదానంలో క్రికెట్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఇన్‌చార్జి తుల రవి, క్రికెట్ కోచ్ ఇన్‌చార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి జనార్ధన్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార స్వామి, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతోనే సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కప్ క్రీడలు గ్రామీణ స్థాయినుంచి జిల్లా స్థాయి వరకూ నిర్వహిస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సిఎం కప్, ప్రజాపాలన విజయోత్సవాలు పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం 5కె రన్ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ప్రజా పాలన ప్రజావిజయోత్సవాల ఇంచార్జి బండి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్, రన్నింగ్,యోగ చేయాలని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి వరకూ క్రీడలు నిర్వహిస్తూ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పట్టణ పురప్రముఖులు, వాకర్స్,ఉషోదయ వాకర్స్‌అసోసియేషన్ సభ్యులు పాల్గొన్న 5కె రన్‌లో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 2024 పురస్కరించుకుని ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ క్రీడాకప్ పోటీలు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, రన్‌నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు. బండి సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రభుత్వం చేపడుతోందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంత యువతి, యువకులు ఉన్నత చదువులతోపాటు క్రీడలపై ఆసక్తి కనపర్చాలన్నారు.

## టిఆర్ఎస్‌వి,బిఆర్ఎస్ నాయకుల బడిబాట

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాలమేరకు వరంగల్ కార్పొరేషన్ పరిధి హసన్ పర్తి మండలంలో టి ఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో గురుకుల బడిబాట కార్యక్రమంలో భాగంగా 65 వ డివిజన్ ఎల్లాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శనకు వెళ్లడం జరిగింది.లోపలికి పోతున్న క్రమంలో ప్రిన్సిపాల్ హాస్టల్ కి సంబంధించిన సిబ్బంది గేటుకు తాళాలు వేసి, లోపలికి వెళనివ్వకుండా అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పోలీసు బలగాలను రప్పించి తమను అక్రమంగా అరెస్టు చేసి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో



నిర్భంధించడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో స్థానిక 65 డివిజన్ కార్పొరేటర్ దివ్య రాణి రాజు నాయక్, హసన్ పర్తి బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బండి రజని కుమార్, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర , 65 డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ దేవనబోయిన కుమారస్వామి, బిఆర్ఎస్ ఎల్లాపూర్ గ్రామ అధ్యక్షులు దోమల శ్రీనివాస్, టిఆర్ఎస్వీ నాయకులు వీరాస్వామి, రాకేష్, శ్రీకాంత్ చారి, స్నేహిత్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ సామాజిక సేవా సంస్థలు మరిన్ని సేవలు అందించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అంతర్జాతీయ లయన్స్ క్లబ్బులు అవసరార్థుల కొరకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ 320ఎఫ్ ఉప గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. లయన్ చొప్పరి సోమయ్య అధ్యక్షతన హనుమకొండ ఫౌండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాయంపేటలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అంతర్జాతీయ లయన్స్ క్లబ్బులు ప్రతి ఏటా అనేక సామాజిక కార్యక్రమాలు పేదప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నా అవసరార్థుల సంఖ్య పెరుగుతున్నందున సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేయాలని కోరారు. సభాధ్యక్షులు లయన్ చొప్పరి సోమయ్య లయన్స్ క్లబ్ రూపొందించిన ప్రణాళిక ప్రకారం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ఐఓసియల్, హెచ్పీసీయల్,బిపిసియల్ తమ వంట గ్యాస్ వాడకందారులకు రూపొందించిన మన వంటగది మన




భాద్యత" అనే క్యాలెండర్ ఈ సందర్భంగా విడుదల చేసారు. సీనియర్ లయన్, తెలంగాణ గ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ తరచుగా సంభవించే గ్యాస్ ప్రమాదాలు కస్టమర్ అజాగ్రత్త వల్ల జర్గుతున్నాయని,ఇందుకోసం కస్టమర్లకు అవగాహన కల్పించే లక్ష్యంతో గత ఏప్రిల్ నుండి ఆయిల్ కంపెనీ బియస్సి (ప్రాథమిక భద్రతా తనిఖీ) కార్యక్రమాలు ఉచితంగా డెలివరీ బాయ్స్ ద్వారా నిర్వహిస్తున్నాయని. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రవి, సీనియర్ లయన్స్ అంజిరెడ్డి, వైవి.వామన్ రావు,నరేందర్, చంద్రశేఖర్,రాజగోపాల్,కెయు పాలకమండలి సభ్యులు రాజు ప్రభుతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పర్వతగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ స్టాఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బహూకరించారు. ఈ సందర్భంగా డిఇఓ మెటీరియల్ విద్యార్థులకు అందజేస్తూ 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మండల శ్రీరాములు, జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ఇంచార్జి ఎన్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో హెల్త్‌క్యాంప్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో ముక్తభారత్(రక్తహీనత) హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బివిపి అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల్యన ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు బెల్లంతో కూడినపల్లి పట్టీలు, నువ్వుల ఉండలు తీసుకుని హిమోగ్లోబిన్ పర్సంటేజ్ పెంచుకోవాలని సూచించారు. రక్తహీనత ఉన్నవారికి అలసట రావడం, నీరసంగా ఉండడం చెమటలు పట్టడం, రుతుక్రమం సరిగా రాకపోవడం జరుగుతుందని, ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బివిపి కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి జయప్రకాష్‌లోయ, వివి నాగేందర్, ఎన్ ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఎం విశ్వనాథం, పూనంచంద్ మాల్పాని, కళాశాల ప్రిన్సిపాల్ సదానందం, సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యో-గుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** గతంలో పిసిసి అధ్యక్షునిగా పనిచేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ధర్నా పాయింట్ కి వచ్చి మీ సమస్యను చాయ్ తాగే సమయంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వారి సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని గురువారం తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, మినిమం పే స్కెల్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అభియాన్ నిరసన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యల గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, తపస్ మహిళా ఉపాధ్యక్షురాలు రేఖ, తదితరులు పాల్గొన్నారు.

## కక్షపూరిత రాజకీయాలతో అభివృద్ధి అసాధ్యం

**ప్రజాపక్షం/నిజాంపేట:** కక్షపూరితంగా హరిష్ రావును అరెస్ట్ చేయటం పట్ల డిబిఎఫ్ ఖండిస్తుందని ఒక ప్రకటనలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ఏదైతే కక్షపూరిత రాజకీయాలను చేశాడో అదే విధానాలను పద్ధతులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. టిఆర్ఎస్ ఒడగొట్టి కాంగ్రెస్ గెలిపించింది. అభివృద్ధి కోసమే తప్ప పార్టీ రాజకీయాల కోసం కాదు అనేది తెలుసుకోవాలని హితువు పలికారు. గత ప్రభుత్వము అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించిందని వాటిని తిరిగి పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి బాటలో నడిచి ఎస్సి, ఎస్టి, బిసి పెద వర్గాల బతుకులు మార్చటం కొరకు ఎన్నికల ఎజెండాలో పెట్టిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాష్ సంజీవ్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ



ప్రజాపక్షం/దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామం పోస్టాఫీసు సమీపంలో వ రంగల్ ఖమ్మం 365 జాతియ రహదారిపై తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకోనదంతో అందులో ఉన్న డ్రైవర్,క్లీనర్‌కి తీ వ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. బియ్యం లోడుతో వెల్తున్న లారి విరమం కోసం రోడ్డు పక్కన నిలిపివేశారు.కాగా గురువారం ఉదయము సుమారు ఐదు గంటల సమయంలో డిల్లి నుండి నర్సరావుపేట కు వెళ్తున భస్మతి రైస్ లారీ మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామం పోస్టాఫీసు వద్దకు వచ్చేసరికి నిద్రమత్తులో అగిఉన్న లారిని బలంగా ఢీకోంది.దీంతో ఎపి39పిజెడ్ 2169 బియ్యం లోడుతో ఉన్న లారీ క్యాబిన్ నుజ్జునుజ్జుయింది.ఇందులో ఉన్న డ్రైవర్ ఇర్ఫన్,కినర్ సాకిర్ ఇంజన్‌లో ఇరుక్కుపోయారు,అదే సమయంలో పోలీసులకు సమచారం అందడంతో స్పందించిన పోలీసులు వేంటనే జెసిబిసహయంతో వారిని బయటికి తిసి 108 లో చికిత్స నిమిత్తం మహబుబాబాద్ ఎరియ అస్పత్రికి తరలిస్తూన క్రమంలో డ్రైవర్ ఇర్ఫన్(28) మృతి చెందడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొనుగోలు కేంద్రం సందర్శన

ప్రజాపక్షం/మల్హర్ : మండలంలోని కొయ్యూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి)మండల అధ్యక్షులు వేల్పుల మహేందర్ రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని అకాల వర్షం వల్ల రైతులు నష్టపోతున్నారని వారికి సరైన సమయంలో మాచర్ వచ్చిన వెంటనే ఓచర్ ఇవ్వాలని కంటాలు నిర్వహించాలని, ఈ అకాల వర్షాల వల్ల సెంటర్ కొనుగోలు నిర్వహితులు సరైన సదుపాయం కలిగించాలని, పరదాలను గాని గోనె సంచుల గన్నీలను గాని సకాలంలో తెప్పిచ్చి లారీలను త్వరగా లోడ్ చేయించి మిల్లర్లకు పంపించాని, రైతులను ఇబ్బందులకు గురిజేయొద్దని మండల అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వేన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్, రైతులు సమ్మయ్య, కుంభం సమ్మిరెడ్డి, బాపురెడ్డి, వీరయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంటాలు త్వరితగతిన నిర్వహించాలి



ప్రజాపక్షం/మల్హర్: అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నామని కాంటాలు త్వరగా నిర్వహించాలని కోరుతూ కొయ్యూరు కొనుగోలు కేంద్రంలో రైతులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మ్యాచ్ ఆర్ తో సంబంధం లేకుండా వారి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షాన్యం పోసి రోజులు గడిచిన కాంటాలు కావడం లేదని మ్యాచర్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే మ్యాచార్ తో సంబంధం లేకుండా వారి ధాన్యం కాంటాలు సాగేలా చూడాలని రైతులకు కోరుతున్నారు.

# సిఎం కప్ పోటీల్లో ఎక్కువ పతకాలు సాధించాలి



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : సిఎం కప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఎక్కువ పతకాలు సాధించాలని డివైఎస్ఓ సత్యవాణి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ, మండల, జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించదంలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు గురువారం వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డివైఎస్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి పోటీలను ఈ నెల 7, 8 తేదీల్లో మండల స్థాయి పోటీలను 10 నుండి 12 వరకు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయి పోటీలకు 16 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణలో నియమ నిబంధనలను పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. ఎంట్రీ ఫారాల నమూనా, నిర్వహించాల్సిన క్రీడా అంశాలను తెలిపారు. సిఎం కప్ యాప్ గురించి ఈడిఎం రాజ్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. సమావేశంలో ఎస్ఓ విజయకుమార్, పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకన్న, సెక్రటరీ రఘువీర్, ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ సారంగపాణి, పిఈటి సంఘం వైస్ ప్రెసిడెంట్ పెద్ది రాజు, ఎస్‌జిఎఫ్ఐ మాజీ సెక్రటరీలు పాక శ్రీనివాస్, బొబ్బిలి వెంకన్నతో పాటు కోచ్‌లు అనిల్‌కుమార్, సుమన్, లింగమూర్తి, కుమార్, రవికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ ఆటలపోటీల నిర్వహణపై అవగాహన



ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలంలో నిర్వహించే సిఎం కప్ ఆటలపోటీల నిర్వహణపై గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు,పీఈటీలకు ఎంపిడిఓ కె వెంకటేశ్వర్లు అవగాహ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ వెకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని గ్రామపంచాయితీల్లో ఉత్సాహవంతులైన క్రీడాకారులను సిఎం కప్ క్రీడల్లో పాల్గొనుటకు ప్రోత్సహించి ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పోర్టల్‌నందు రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు తమతమ గ్రామ కార్యదర్శులను కలవాలని అన్నారు.ఈ నెల 7,8 తేదీలలో మహాదేవపూర్, సూరారం, కాళేశ్వరం గ్రామాలలో క్రీడలు నిర్వహించబడునని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో క్రీడలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు,పీఈటీలు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ ఆపే దమ్ము ఎవరికీ లేదు



ప్రజాపక్షం/మల్హర్: మండల కేంద్రమైన తాడిచెర్లలో కేసారపు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులపై సమావేశం ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం ఎస్సీ వర్గీకరణ జరుగుతేనే ఎస్సీ లలో ఉన్న అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మాదిగల మహాత్ముడు మాదిగల ఆత్మగౌరవం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి గత 30 సంవత్సరాలుగా పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ కొన్ని వ్యతిరేక శక్తులు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తప్పుడు తీర్పు ఇచ్చిందని మనువాద స్ఫూర్తితో మాట్లాడుతున్న వ్యక్తులు వారి రాజకీయ స్వలాభాల కోసం అమాయకమైన మాలలను రెచ్చగొట్టడం అనేది వారిది సరైన పద్ధతి కాదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఈ భారత సమాజం ద్రోహులుగానే చూస్తుందని గుర్తు చేస్తూ మందకృష్ణ మాదిగ ని విమర్శిస్తే మాదిగ, మాదిగ ఉపకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు చూస్తూ ఊరుకోరని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్, సీనియర్ నాయకులు కేసారపు చంద్రయ్య, పులిగంటి నరసయ్య, ఎమ్మార్పీఎస్ మల్హర్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు అరుణ్, ఇందారపు కుమార్, తుంగపల్లి సాత్విక్, ఇందాక శ్రీను, ఇందారపు రఘువరన్, కొలుగూరి సందీప్, కేసారపు అరుణ్, ఇందారపు చరణ్, బూడిద సుదర్శన్, ఇందారపు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ శోచనీయం



ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రజా సమస్యలను ప్రతిపక్ష హోదాలో ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే, అడ్డదారిన మాజీ మంత్రి హరీష్ రావున అరెస్టు చేయడం శోచనీయమన్ని బిఆర్ఎస్ మెదక్ నియోజక వర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల నాయకులతో కలిసి ఏడుపాయల కమాన్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ గొంతుక, మాజీ మంత్రి హరీష్ రావు పై చక్రదర్ గౌడ్ అనే వ్యక్తి తప్పుడు ఫిర్యాదులు చేస్తే, అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి తాబేదార్లుగా వ్యవహరించవద్దని సూచించారు. రేపు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనే నన్న విషయాన్ని గుర్తించుకొని పని చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి యేడాది అవుతున్నా అందరికీ రుణమాఫీ చేయలేదని, రైతుబందు ఇవ్వలేదని, ఫించన్లు పెంచలేదని ఆరోపించారు. తప్పుడు హామీలు ఇచ్చి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. అక్రమ అరెస్ట్ ద్వార బీఆర్ఎస్ గొంతు నొక్కలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జగన్నాథం, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్, మాజీ జెడ్ టీసీ అంజనేయులు, మాజీ మారెక్ కమిటీ చెరన్ మానిక్ రెడ్డి, కిష్టయ్య, వెంకటేశం, మనోహర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# కోతుల నివారణకు చర్యలు తీసుకోండి

ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలంలో కోతుల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ ఆధ్వర్యంలో గురువారం అటవీశాఖాధికారి రవికి వినతిపత్రాన్ని అందించారు.కోతులతో పరిస్థితులు దినదిన గండంగా మారాయని మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కోతులు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని,ఇళ్లలోకి చొరబడి వస్తువులను ఎత్తుకెళ్లడంతో పాటు ప్రజలపై దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.రోజూ కోతుల దాడిలో చిన్నాపెద్దా తేడా లేకుండా ఇబ్బంది పడుతున్నారని కోతుల బారిన పడి ప్రజలు గాయాలపాలౌతున్నారని గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతులతో ప్రజలు భయటకు రావడానికి వణికిపోతున్నారని వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనేస్పందించి అటవీశాఖాధికారులు కోతుల నివారణకు చర్యలు చేపట్టి వాటిని దూర ప్రాంతాలకు తరలించి ప్రజలనుకోతుల బారినుండి కాపాడాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు లింగాల సమ్మయ్య,నల్లబూగ ధర్మయ్య,మంధని రవితేజ,లింగాల నిఖిల్,చింతకుంట్ల సదానందం,లింగాల సుశాంత్ తదితరులు ఆపాల్గొన్నారు.

# మానుకోట జెఎన్‌టియు కళాశాల అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: మహబూబాబాద్ జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి నిధులు సమకూర్చేందుకు కృషిచేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ విద్యార్థులకు హామీ ఇచ్చారు. బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే పురస్కరించుకుని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. జెఎన్‌టియు కళాశాల అభివృద్ధికి నిధులు, భూమి, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జెఎన్‌టియు నోడల్ ఆఫీసర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ.అరుణకుమారి మాట్లాడుతూ ఉన్నత విద్యా అవకాశాల గురించి, ఉన్నత శిఖరాలని విద్యార్థులు అధిరోహించడానికి వారి ప్రణాళికని రచించుకుని దానికి తగ్గట్టుగా శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.బలరాంనాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం శ్రమించి మంచిగా చదువుకుని, తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలంతో బిటెక్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రులు,కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు కోట్ల రూపాయల ఆదా



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ములుగు బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వరంగల్ 2 డిపో మేనేజర్ జోష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్‌టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకం అమలు చేశామని, ఇప్పటి వరకు రూ.114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించుకోవడం ద్వారా రూ.3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారంలో బస్ డిపో మంజూరు కావడమే కాకుండా ములుగు జిల్లా కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని అన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, రాష్ట్రంలోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణంను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్‌టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సర పాలనలో అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే

సత్తన్న పాలకుడు కాదు.. సేవకుడు

భూపాలపల్లి గడ్డపై సత్తన్న మార్క్


పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం

అవినీతి రహిత పాలన సత్తన్నకే సాధ్యం

నిత్యం 108 లా పని చేస్తున్న నేత

అసెంబ్లీకి కొత్త అయినా నియోజకవర్గం పై పట్టు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే అయినా సత్తన్న అని ఆప్యాయతగా పిలిచే ఏకైక నాయకుడు ప్రజల మనసు గెలుచుకున్న గండ్ర సత్యనారాయణ రావు 12 నెలల పాలనలో ఎమ్మెల్యే గండ్ర సత్తన్న అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేస్తున్నాడు. నియోజకవర్గంలో అవినీతిరహిత పాలనను అందించడం గండ్ర సత్యనారాయణ రావుకే సాధ్యమైంది. పేదల కష్టాలు తన వృత్తి వ్యాపారాలుగా ఎంచుకొని ఆయన పాలకుడుగా కాకుండా సేవకుడిగా ముందుకు సాగుతున్నారు. భూపాలపల్లిని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తూ, సీఎం, మంత్రులు, ఎంపీల సహాయ, సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేస్తూ పాలనపై పట్టుబిగించారు. నిత్యం నియోజకవర్గాన్ని చుట్టుముడుతూ, ఆపదలో ఉన్న వారికి అన్నా అని పిలిస్తే 108 లాగా ప్రజల సమస్యలపై స్పందిస్తూ, పరిష్కారానికి కృషి చేస్తూ, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల్లా పరుగులు పెట్టిస్తూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అసెంబ్లీకి కొత్తగా అడుగు పెట్టినా, నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలను పెంచుకుంటూ దూకుడుగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జీఎస్సార్ రామన్న రోజుల్లో భూపాలపల్లిని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నాడు. ప్రజల్లో మంచి పలుకుబడి సాధించిన గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తున్నందున సందర్భంగా ఆయన పాలనపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.. ప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తూ, భూపాలపల్లి ఎమ్మెల్యేగా భాధ్యతలు చేపట్టినప్పటి నుండి గండ్ర సత్యనారాయణ రావు ప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనదైన మార్క్ చూపిస్తున్నాడు. బాధ్యతలు చేపట్టిన 12 నెలల కాలంలో నియోజక వర్గ ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందిస్తూ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారు. ప్రజా సేవే తన నైజంగా, ప్రజా సమస్యల పరిష్కారమే తన వృత్తిగా సేవలందిస్తూ జన హృదయ నేతగా పేరు, ప్రఖ్యాతులు సంపాదిస్తూ నియోజకవర ప్రజల హృదయాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తన స్థానాన్ని పదిల పరుచుకున్నాడు.



**పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం..**

గండ్ర సత్యనారాయణరావు ఎమ్మెల్యేగా తనదైన శైలిలో ముందుకు సాగుతూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాడు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపేందుకు కృషి చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీల సహకారంలో నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు 124 చెరువులు ధ్వంసం కాగా, యుద్ధ ప్రాతిపదికన రూ.124 కోట్లు మంజూరుకు పట్టుబట్టి మరమ్మతులు చేయించారు. కొత్తగా ఏర్పడిన గోరికొత్తపల్లి మండలంలో ఆఫీసుల కోసం రూ.8.40 కోట్లు మంజూరు చేయించి, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. తాగునీటి సమస్యను తీర్చేందుకు అమృత్ స్కీమ్ కింద రూ.32 లక్షలతో వాటర్ హెడ్ట్యాంకులు, పైప్లైన్ మరమ్మతులు చేయించారు. ఎంఆర్ఆర్ కింద రూ.120 కోట్లతో రోడ్లు మరమ్మతులు చేపట్టారు. మారుమూల ప్రాంతాల్లో సత్వర సేవలకోసం రూ.80 లక్షల తో మొగుళ్లపల్లి, శాయంపేట, మండలాల్లో అంబులెన్స్ లు ప్రారంభించారు. ఆయా మండలాల్లో ఆయకట్టుకు సాగునీరు అందించేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లను పునరుద్ధరించారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ధర్మరావుపేట, ఒడితల, నవాబుపేట, మంజూర్ నగర్ లో సబ్ స్టేషన్లు ప్రారంభించారు. గాంధీ నగర్ లో 60 ఎకరాల్లో 200 యూనిట్లతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. రూ.2.50కోట్లతో మహిళా సమాఖ్య భవనం, రూ. 25 లక్షలతో జీపీ భవనం ప్రారంభించారు.గణ పురం మండలం గాంధీనగర్ గుట్టపై 40 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు సుమారు రూ.160 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. రూ.10 కోట్లతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. జాతీయ రహదారి వెంట గ్రామా సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారు. సింగరేణి ఆస్పత్రిలో రూ.1.10 కోట్ల తో సిటీ స్కాన్ ఏర్పాటు చేశారు. 100 పడకల ఆస్పత్రిలో మూడవ ఫ్లోర్లో రూ.7 కోట్లతో పనులు ప్రారంభించారు. మరిన్ని నిధులు సమకూర్చి ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. గణపురం, రేగొండ మండలాల్లో ఆధ్యాత్మికత, టూరిజం హబ్, రహదారుల నిర్మాణాలకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. రూ.10 కోట్లతో వివిధ దేవాలయాల అభివద్ధి పనులు చేపట్టారు. రూ. 12.15 కోట్లతో కోడవటంచ ఆలయ అభివృద్ధికి పనులు ప్రారంభించారు. టూరిజం నుండి రూ.10 కోట్లు మంజూరు చేయించి, రూ.కోటితో బుగులోని జాతర గుట్టకు మెట్ల నిర్మాణం చేపట్టారు. బుద్దారం నుండి భాగిర్తిపేట రోడ్డుకు రూ.20 కోట్లు, గణపురం మేయిన్ రోడ్డు వెడల్పుకు రూ.18 కోట్లు, ఎస్ఆర్జీఎస్ ద్వారా వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లకు రూ.50కోట్లు, గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం ట్యాంక్ బండ్ సుందరీకరణకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. భూపాలపల్లి జిల్లాలోని ఏకైక మున్సిపాలిటీ అయిన భూపాలపల్లి 30 వార్డులను అభివృద్ధిలో ముందు నిలుపేందుకు చక్రం తిప్పుతున్నారు. గతంలో ఉన్న పెండింగ్ పనులతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తూ, జయశంకర్ జిల్లాలో భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు 221 గ్రామాలను (బుడా) భూపాలపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో చేర్చారు. వారి అభివృద్ధిపై సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు భూపాలపల్లిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య రైతులకు పశుపోషణ, ఉచిత కృత్రిమ గర్భధారణ గురించి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో పశువులకు ఉచిత కృత్రిమ గర్భాధారణ ఇచ్చి సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించి మేలు జాతి దూడలను పొందాలని కోరారు. పశువులకు ఏమైనా సమస్యలు ఉంటే పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియజేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో41 పశువులకు గర్భస్థ పరీక్షలు, 17 పశువులకు సాధారణ చికిత్సలు, 9 పశువులకు కృత్రిమ గర్భధారణ, 49 దూడలకు నటన నివారణ మందులు త్రాగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు నాగార్జున పాటిల్, సౌమ్య రెడ్డి, ప్రవీణ్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సతీష్ కుమార్, సలావుద్దీన్, గోపాల్, శివాజీ, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది అడివప్ప, యాదయ్య, సుధాకర్ గోపాల మిత్రలు షర్ఫుద్దీన్, సాయిలు, గ్రామ పశుపోషకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల కోసం... భూమి తల్లిని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/గజ్వేల్:** భవిష్యత్తు తరాల కోసం భూమి తల్లిని కాపాడుకుందామని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లోని రైతు వేదికలో నేల దినోత్సవం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నేల తల్లితో సమానమని, దీనిని దృష్టిలో పెట్టుకొని కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన గురుతర బాధ్యతగా గుర్తించాలని ఆకాంక్షించారు. భూమి కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం నేల జీవ శక్తిని కొనసాగించాలని, అయితే విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 22 రకాల నేలలు ఉన్నాయని, ఇందులో నల్ల, ఎర్ర, ఇసుక నేలల్లోనే అనేక రకాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. నీటి నిలువ సామర్థం, పోషకాల లభ్యత నేల స్వభావాన్ని బట్టి ఉంటుందని, రాష్ట్రంలో అక్కడక్కడ చౌడు భూములు ఉండగా, వాటిని కూడా సాగులోకి తేగల శక్తి మనకుందని అన్నారు. నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందని, దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట (జీలుగ, జనుము, పిల్లి పెసర) ఎరువులు వాడాలని చెప్పారు. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉండగా, వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడంతో భూమి కోతకు గురి కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. సారవంతమైన కర్బన పదర్థాలు కొట్టుకు పోకుండా ఉంటుందని, నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చని పేర్కొన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని, ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందని, 60 శాతం బోరుబావులు చాలా లోతు నుండి నీళ్ళు తోడడం వలన లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి పంట దిగుబడి తగ్గుదలకు కారణంగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. నేలపై మంచి మార్పు నెమ్మదిగా వస్తుందని, భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మర్చిపోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఓలు నాగరాజు, శైలజ, ఎఈఓ నలీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను నిలువరించలేరు



**ప్రజాపక్షం/గజ్వేల్:** అక్రమ అరెస్టులు, కేసులతో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని, నిర్భందాన్ని ప్రయోగించి ప్రశ్నించే గొంతులను నొక్కాలని ప్రయత్నిస్తున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనలో అడుగడునా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ విలువల్ని మంటగలుపుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏడో గ్యారంటీ అని మాట్లాడిన రేవంత్ రెడ్డి మాటలు నీటి మీద రాతలే అయ్యాయని ఏద్దేవా చేశారు. కేవలం ప్రతిపక్ష నాయకులను అదుపు చేసేందుకే పోలీసులు పని చేస్తున్నారని, శాంతి భద్రతలు గాలికొదిలేశారని ఆరోపించారు. నిత్యం హత్యలు, మానభంగాలు, దోపిడీలతో క్రైమ్ రేట్ పెరుగుతుండగా, ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష నేతలను వేధించేందుకే పోలీసులను వాడుతుందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిలదీస్తున్న ప్రతిపక్ష నేతలను వేదించడమే పనిగా పెట్టుకున్నట్లు ఆరోపించారు. అయినా నిర్భంధాలు, అరెస్టులు తమ పార్టీకి కొత్త కాదని, వీటిని ఎదుర్కొనే పోరాడి తెలంగాణ సాధించామని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేయడంతో సంఘీభావం ప్రకటించడానికి వెళ్లిన హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుండగా, సీఎం రేవంత్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని వివరించారు.

## కస్తూరిబా గాంధీ విద్యాలయం తనిఖీ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** తెలంగాణ రాష్ట్రంలో గురుకుల హాస్టల్ లో ఫుడ్ ఇన్ఫెక్షన్ జరుగుతున్న కారణంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం గురువారం అల్లాదుర్ మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేశారు. బాలికల హాస్టల్ లో పరిసరాలను శుభ్రతను పరిశీలించారు. వారు మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పరిసరాల శుభ్రతను పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హాస్టల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం అల్లాదూర్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు, యువజన నాయకులు కృష్ణ గౌడ్, నజీం సాయికుమార్, సూర్యకుమార్, లతీఫ్, నాగరాజు, మస్తాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులు అమానుషం



**ప్రజాపక్షం/గజ్వేల్:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషమని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ రక్షణ కోసం ఎంతోమంది భారతదేశ సైనికులు మృతి చెందగా, ప్రస్తుతం అక్కడ హిందువులపై అకృత్యాలు, హత్యలు, అత్యాచారాలు దురదృష్టకరమని నిలదీశారు. దేశంలోని హిందువులు సంఘటితమై బాంగ్లాదేశ్ లో హిందులపై జరుగుతున్న దాడులను నిలదీయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం దేశ భద్రత బలగాలను బాంగ్లాదేశ్ పంపి అక్కడి పరిస్థితులు సరిదిద్దాలని పేర్కొన్నారు. హిందువులు ఐక్యంగా ఉండి ఎంతో గొప్పదైన హిందూ సనాతన ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోవాలని, ప్రపంచ దేశాలు హిందూ ధర్మాన్ని గౌరవిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలి

**ప్రజాపక్షం/కమలాపూర్ :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడానికి నిరసిస్తూ కమలాపూర్ బస్టాండ్ వద్ద టిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు బస్టాండ్ వద్దకు చేరుకోని ఆందోళనకారులను అదుపులోకి తీసుకోని వదిలేశారు. ఆందో ళనలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామ పంచాయతీ వద్ద గురువారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల శిభిరం నిర్వహించగా, స్థానికుల నుండి విశేష స్పందన లభించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కిరణ్ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు జ్యోతి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, కంటి చూపు సరిగా లేని వారికి చెన్నూర్ ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించనున్నట్లు కిరణ్ ఆసుపత్రి నిర్వాహకులు డా॥ లక్ష్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫౌల్ట్రీ నీ ఇక్కడ నుంచి తొలిగించండి

### దుర్వాసనతో చస్తున్నాం...



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలంలోని భూర్నపల్లి గ్రామం దగ్గర ఫౌల్ట్రీ ఫాం నుంచి అధికంగా దుర్వాసన వస్తుందని గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో ఎంపిడివో అనితకు భూర్నపల్లి గ్రామస్తులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస కుటుంబాలకు సుమారు 200 మీటర్ల దూరంలో కోళ్ల ఫాం ను నిర్మించారు అని ఆ కోళ్ల ఫాం నుంచి వచ్చే దుర్వాసన వల్ల మా కుటుంబాలు,మా గ్రామ ప్రజలందరం అనారోగ్యలకు గురికావడం జరుగుతుందని ఫారంలో ఉన్న కోళ్లు చనిపోవడం,వాటి నుంచి వచ్చే ఎరువుల వల్ల అనేకమేన ఈగలు,దోమలు వచ్చి అనారోగ్యం కావడం జరుగుందని అన్నారు.ఈ ఫాం పరిసర ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు.ఫాం నుంచి వచ్చే దుర్వాసనకు వ్యవసాయ పనులకు కూడా కూలీలు రావడం లేదన్నారు.వ్యవసాయ పనులు కూడా చేయలేక పోతున్నాం అన్నారు.ఈ ఫాం వల్ల అనేకంగా నష్టపోతున్నామని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కోళ్ల ఫాంను మూసివేయల్సిందిగా గ్రామస్తుల నుంచి కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గోన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గడపగడపకూ తీసుకెళ్లాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో గడపగడపకు తీసుకుపోవాలని చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరగగా కార్యక్రమంను ఉద్దేశించి మండల అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో ఈనెల 8వ తారీఖున చిట్యాల మండల కేంద్రంలో విజయోత్సవ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు జిల్లా మంత్రులు, ఎంపీ, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విచ్చేస్తున్నందున మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామాల వారిగా జనాన్ని ఎక్కువగ తరలించి సభను విజయవంతం చేయలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చేస్తున్న అభివృద్ధిని తెలుపుతు అలాగే పోయిన సర్కార్ ప్రజలను ఆర్థికంగా ఎంతో నష్టపరిచిందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల అమలు అభివృద్ధిని గ్రామాలలో ప్రతి గడపగడపకు తీసుకుపోయి పార్టీని బలోపేత పరుస్తూ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా బాధ్యతయుతంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి, ఎస్టి, ఎస్సీ, బీసీ,సెల్ నందరాజు, బొట్ల రవి, బుర్ర శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, రైతు విభాగం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, స్థానిక మాజీ ఎంపిటిసి దబ్బేట అనిల్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇల్లందగ్రామంలో పడకేసిన పారిశుభ్రం..





**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామంలో పారిశుభ్రం పడకేసింది. దీనికి నిదర్శనం గ్రామంలో రహదారికి ఇరువైపులా వ్యర్థ పదార్థాలు విచ్చలవిడిగా పరవేయడంతో అటుగా నిత్యం ప్రయానిస్తున్న ప్రయాణికుల దుర్వాసనలతో తీవ్ర ఇబందులు పడుతున్నారు. ఇలా రోడ్డుకు ఇరువైపులా వ్యర్థపదార్థాలు వెలువడుతున్న కారణంగా అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా లేదా ఒకవేళ విధులు నిర్వర్తిస్తే వ్యర్థ పదార్థాలు రోడ్డుకిరువైపులా ఎలా దర్శనమిస్తాయన్న చెత్త, వ్యర్థపదార్దాలు ఎందుకు తొలగించడం లేదో వారికే తెలియాలి. గ్రామ పంచాయతీలకు వాహనాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా చెత్తను సేకరించే విధంగా ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి, నిర్మించిన డంపింగ్ యార్డులకు చెత్తను ఎందుకు తరలించడం లేదన్న వాదన వ్యక్తం అవుతుంది. ప్రత్యేక అధికారుల పరిపాలన వైపరీత్యామా...? గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యమా..? ఎవరి ఇష్టానికి వారు వ్యర్థపదార్థాలను రోడ్డుకి ఇరువైపులా పదవీస్తుంటే వర్ధన్నపేట మండలానికి చెందిన అధికారులు రోజు ఉదయాన్నే వరంగల్ నుంచి బయలుదేరి విధులు నిర్వర్తించి, తిరిగి వరంగల్ వైపు వెళుతుంటారు. అలాంటప్పుడు రోడ్డుకు ఇరువైపులా వెలువడుతున్న దుర్వాసనలు, వేసిన వ్యర్థ పదార్థాలను ఎందుకు కన్నెత్తి చూడడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవేళ చూసినప్పటికీ వ్యర్థ పదార్థాలను తొలగించే బాధ్యతలతో అధికారులకు పనిలేదనే ఉద్దేశమా..? లేక వాటిని తొలగించేందుకు సంబంధిత సిబ్బంది ఉన్నారని నిర్లక్ష్యమా..? తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల అసలు సంగతి ఏంటన్న విషయం ప్రశ్నార్థకమైంది.

## ప్రశ్నిస్తే కేసులు పెడతారా? కాంగ్రెస్ ప్రభుత్వమే శాశ్వతం కాదు



స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** మాజీ మంత్రి హరీష్‌రావు అరెస్టును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి హరీష్‌రావు ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యే మాణిక్‌రావు ,డిసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కలిసి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండిపడారు, ఈసందర్భంగ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కచర ప్రభుత్వానికి ప్రజా కోర్టులో సంకెళ్లు తప్పవు అన్నారు. పోలీసులు పనితీరు మార్చుకోవాలని, పోలీసులు కాంగ్రెస్ నేతలకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ అయ్యిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు తప్పులు చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలను అణిచివేసే ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. ఏడాది దుర్మార్గపు పాలనపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు అధికారులందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, శాశ్వతం కాదు ఆయన పతనం మొదలైనదని జోష్యం చెప్పారు. వెయ్యి మంది రేవంత్ రెడ్డిలు ఒకటైన బీఆర్ఎస్ పార్టీని ఏమి చేయలేరు అన్నారు. బీఆర్ఎస్ ను ఎంత అణచివేలయాలని చూస్తే అంత తిరుగుబాటు లేస్తుందనారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి అంటూ హెచ్చరించారు.

## కెయులో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/కేయు క్యాంపస్ :** బిఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ బిఆర్ఎస్వి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అధికార బలంతో పోలీసులను అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందులకు గురిచేసే విధంగా కుట్రలు పన్నుతున్నారని బిఆర్ఎస్వి రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య, యూనివర్సిటీ ఇన్చార్జి జెట్టి రాజేందర్, హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అరూరి రంజిత్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కెయు మొదటి గేటు వద్ద దహనం చేశారు.గురువారం రాష్ట్రంలో పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తిస్తూ తమ పార్టీ శాసన సభ్యులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని వారు వాపోయారు.అత్యంత దురుసుగా మాజీ మంత్రులను , మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ముమ్మాటికి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని అన్నారు.అక్రమ కేసులతో, అణచివేతలతో ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నామని అనుకోవడం ప్రభుత్వ దురాలోచన విధానానికి పరాకాష్ట..అని ఇప్పటికైనా ప్రభుత్వ తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

## హాస్పిటల్ ముందు ఆగిన వాహనాలు

### ఏదైనా ప్రమాదం జరిగితే నమో నమః



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై రాకపోకల మధ్య వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని లక్ష్మి గణపతి ప్రైవేట్ హాస్పిటల్ ముందు ఆగిన వాహనాలు వాహనదారులకు ఇబ్బందిగా మారుతుందన్న సంగతి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అంత పెద్ద ఆసుపత్రి ముందు నిత్యం వాహనాలు ఆపడంతో ప్రయాణికులకు ప్రమాదం జరిగితే ఏంటి పరిస్థితి అంటూ స్థానికులు వాపోతున్నారు. పార్కింగ్ ప్లేస్ లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో హాస్పిటల్ వచ్చేవారు రోడ్డుపైనే వాహనాలు నిలిపివేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఓం నమో నమః అంతే సంగతులు అంటున్నారు. రోడ్డు వెడల్పు కార్యాచరణ తరువాత పార్కింగ్ ప్లేస్ లేకుండా భవనాలకు ఎలా అనుమతి ఇస్తున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పట్టణ పరిధిలో భవనాలకు పార్కింగ్ ప్లేస్ లేకుండా వ్యాపారస్తులను ఉద్దేశించి, ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## చదువు నేర్చుకోవడం ఎంత కష్టమో



**ప్రజాపక్షం/నెక్కొండ:** చదువు నేర్చుకోవడం ప్రస్తుత రోజుల్లో ఎంతో ఇబ్బంది ఏర్పడుతున్నది. అందుకు ఉదాహరణ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పలు గ్రామాలు, గిరిజన తండాలలో, చదువు నేర్చుకోవడం కోసం చిన్నారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఆటోలలో ఇరీకి కూర్చొని వెళ్తున్నారు. ఏ మాత్రం ఆదమరిచిన ప్రాణాలే హరి అనే లా ఉన్నాయి. ఇదిలా ఉండగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం చదువుకొంటున్నారు. చదువుకోనడం తల్లితండ్రులవంతయితే చదువు నేర్చుకోవడం విద్యార్థుల వంతు అవుతుంది. తల్లిదండ్రులు విద్యార్థులు నిత్యం చదువు కోనడం కోసం, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువు నేర్చుకోవడం కోసం రవాణా సౌకర్యాలు లేక ఆటోలలో ఇరికి ఇరికీ ప్రమాదపుటంచులో నిత్యం ప్రయాణిస్తున్న విద్యార్థులు, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## నివాళులు అర్పించిన ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ అంజమ్మ యాదవరెడ్డిల తల్లి కట్ట వెంకటమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాం రెడ్డి, ఏల సుందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి, ఎర్రంరెడ్డి సంజీవరెడ్డి, యువజన నాయకులు ఉప్పుల స్మార్ట్, ప్రదీప్ ఉన్నారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ జన్మదిన వేడుకలు గురువారం సంగుపేట్ లక్ష్మీదేవి గార్డెన్ లో నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుర్మ నాగయ్య, శీను, ప్రభు, చెన్నప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదరకు జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** తెలంగాణ రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదర్‌ను కలిసి పుష్ప గుచ్చమిచ్చి పుట్టిన రోజు విషెష్ తెలిపారు. ఈసందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గా వైద్య శాఖలో తనదైన ముద్రను వేస్తున్నారని కొనియాడారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/సదాశివపేట :** శ్రీశ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ భూమి పూజ నిర్వహించారు. సదాశివపేట పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క విగ్రహ ప్రతిష్టాపన కొరకై అమోదించిన భూమి పూజ కొరకు ,జాతీయ స్థాయిలో డాక్టరేట్ పొందిన శ్రీ దైవాజ్ఞ శ్రీమాన్ శ్రీనివాసమూర్తి స్థానిక జ్యోతిష్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,తనయుడు శ్రీ చింతాసాయినాథ్, వైస్ చైర్మన్ చింత గోపాల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ చిలువేరి రవి పద్మశాలి సంఘం పెద్దలు అంబాటి విశ్వనాథం , ఆడ్డగట్ల, గుజ్జరి అంజనేయులు ,రమాండ్ల రాజు, సభ్యులు కొంగరి ప్రభు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భూపాలపల్లి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యేకు డిపో మేనేజర్, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా పాలనలో మహా లక్ష్ములకు నిరాటంకంగా ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. అనంతరం




ఎమ్మెల్యే కు పలువురు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆర్టీసీ డిపో ప్రాంగాణంలో డిఎం, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు ముంజల రవీందర్, శిరూప అనిల్, దాట్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంక్‌లోన్ ఇప్పిస్తానంటూ మహిళను మోసం చేసిన ఘనుడు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** బ్యాంక్ లోన్ ఇప్పిస్తానంటూ ఓ వ్యక్తి మహిళను మోసం చేసి మహిళ అకౌంట్లో నుండి రూ.8లక్షల 70వేలు కాజేసిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత మహిళ భర్త తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్డి గ్రామానికి చెందిన పస్నీరు అనిత అనే మహిళ అనారోగ్యం పాలుకావడంతో తాము దాచుకున్న రూ.10లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోవడం జరిగింది. దీంతో వారికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో అదే వెల్డి గ్రామానికి చెందిన పెద్దగోని రాజుగౌడ్ అనే వ్యక్తి అనిత అవసరాన్ని ఆసరాగా చేసుకుని తనకు బ్యాంక్‌వారు తెలుసంటూ వారికి బ్యాంక్ లోన్ ఇప్పిస్తానంటూ నమ్మబలికి వారి వద్ద నుండి ఎస్‌బీఐ బ్యాంక్ పాస్‌బుక్, ఏటీఎం కార్డ్, ఏటీఎం పిన్ నెంబర్, 13 చెక్కులు, ఇంటికి సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్‌తో సహా రాజు తీసుకున్నాడు. దీంతో రాజు జనగామలోని ఆప్టస్ అనే ప్రైవేట్ బ్యాంక్‌లో నిర్వాహకులతో మాట్లాడి అనిత పేరుమీద రూ.10లక్షల మార్టిగేజ్ లోన్ మంజూరు చేయడం జరిగింది. దీంతో బ్యాంక్ నిర్వాహకులు ఇన్సూరెన్స్, ట్యాక్సులు అన్ని పోను రూ.8లక్షల 70వేలు అనిత ఎస్‌బీఐ బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరిగింది. దీంతో రాజు అనితకు చెప్పకుండా తనవద్ద ఉన్న అదనపు చెక్కులలో ఒక చెక్కుతో రూ.8,70,000లు తన అమ్మ స్వరూప అకౌంట్‌లోకి జమ చేసుకోవడం జరిగింది. ఇదంతా అనితకు తెలియకుండా జరగడం, అప్పటికే లోన్ మంజూరై నెల కావడంతో బ్యాంక్ నిర్వాహకులు ఇన్స్‌టాల్‌మెంట్ కట్టాలని ఆమెకు కాల్‌చేసి చెప్పడం జరిగింది. దీంతో ఆమె రాజును అడుగగా మాయమాటలు చెప్పిన రాజు ఆమెతో మొదటి ఇన్స్‌టాల్‌మెంట్ కట్టించాడు. దీంతో రెండవ నెల ఇన్స్‌టాల్‌మెంట్ కూడా కట్టాలని బ్యాంక్ వారు ఫోన్ చేయడంతో మహిళ తన బంధువులతో కలిసి బ్యాంక్ నిర్వాహకులను కలువగా వారు స్టేట్‌మెంట్ అందించడం జరిగింది. దీంతో రాజు తమను మోసం చేశాడని అనిత గ్రహించి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు దీనిపై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఎస్ఐ దూదిమెట్ల నరేష్‌ను వివరణ కోరగా మహిళ ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని బ్యాంక్ డబ్బుతో కూడుకున్న వ్యవహారం కనుక కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దోషులు ఎవరైనా ఉపేక్షించేది లేదని వారిపై కేసు నమోదుచేస్తామని ఎస్ఐ తెలిపారు.



## ప్రపంచ మృత్తిక దినోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ రైతువేదిక యం దు ప్రపంచ నేల దినోత్సవం (సాయిల్ హెల్త్ డే) ని పురస్కారించుకొని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ, నేలను పరిరక్షణ చేసుకొని పరిపుష్టి నేలల ను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వాడకం, వానపాముల ఎరువు వాడకం ద్వారా నేల ఆరోగ్యాన్ని రక్షిస్తూ మంచి పంట దిగుబడులని సాధించవచ్చు అని చెప్పారు. అలాగే వరి పొలములో వరి కొయ్యలను కాల్చగూడదు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత మౌనిక ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/టేక్మాల్ :** ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా గురువారం రువారం రైతు వేదికలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ రైతులకు నేల ఆరోగ్యం, మట్టి పరీక్షల ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవుల స్థితిగతులు, సేంద్రియ ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట పంటల ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శివంపేట ఎస్సై మధుకర్‌రెడ్డి అన్నారు. శివంపేట మండల కేంద్ర లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు శివంపెట్ ఎస్సై మధుకర్ రెడ్డి షీ టీమ్ పై అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు చైల్డ్ పోర్నోగ్రఫీ డ్రగ్స్ అవేర్నెస్ సైబర్ క్రైమ్ అవేర్నెస్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు, షీ టీం సభ్యురాలు స్వరూప పాల్గొన్నారు.

## ప్రజాకళా యాత్రలో ప్రభుత్వ పథకాల ప్రచారం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా కళా యాత్రలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అన్నారం, చంద్రుపల్లి గ్రామాల్లో గురువారం రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సాంస్కృతిక కళా బృందం విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆరు గ్యారెంటీలపై సాంస్కృతిక కళా బృందం ఆటపాటల ద్వారా ప్రజలకు వివరించారు. ప్రజా కళా యాత్ర కార్యక్రమం సందర్భంగా డిఎస్‌బి సాంస్కృతిక విభాగం మంథని డివిజన్ అధ్యక్షులు రాజ్ సదువలి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు వంటగ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంపు, అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రభుత్వం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు భూపాలపల్లి జిల్లా టీం లీడర్ ఓనపాకల కుమార్, సొదారి సురేందర్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్ చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, జాడి సుమలత, కాస స్వాతి పులి రాధిక, సెగ్గం శిరీష, గద్దం నాగమణి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 27,28వ తేదీలలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల సందర్భంగా డిసెంబర్ 27న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మదార్, బెల్లి సంపత్, ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ 5వ జాతీయ మహా–సభలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 13,14,15వ తేదీలలో హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో జరిగే టీయూసీఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం లేబర్‌కోడల వంటి క్రూరమైన కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చి యావత్ కార్మికుల కడుపు కొట్టిందన్నారు. కార్మిక లోక సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో జరుగబోయే 5వ జాతీయ మహాసభలకు కార్మికలోకం కదలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎండీ కాశీం, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి మాన్యపు భుజేందర్, ఏదుకొండలు, రాయుడు, జి కొమురయ్య, బి రాజు, ఎండీ రఫి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోసంఘుల జెఎసి దార్నాను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం మోటర్ సైకిల్ కార్మికులకు ఇచ్చిన ఉన్నికల వాగ్దనాలను అమలు చేయాలని అటో సంఘుల జేఏసి అధ్వర్యంలో డిసెంబర్ ౧౧ నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ట్రేడ్ యునియన్ సెంటర్ అఫ్ ఇండియామహుబుబాబాద్ జిల్లా అధ్యాక్షులు కొత్తపల్లి రవి తెలిపారు.గురువాం అటో బందుకు సంబందించిన కరపత్రని మండలకేంద్రంలో అవిష్కరించారు.ఈ సందర్బంగా అయాన మట్లాడుతూ ఆటో,క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ ౧౨ వేలు,కార్మికుల సంక్షమబోర్డు,ఆటో పర్మిట్లు,ఆటో మీటర్ చార్జీలను పెంచాలి,అటోలకు ఇన్సురెన్స్‌రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి,యాక్సిడెంట్ బీమాను రూ ౧౦ లక్షలకు పెంచాలి,వృద్దాప్య ఫించన్ ఇవ్వాలి.తదితర డిమాండ్లను పరిష్కర డిమాండ్ల దర్నకు అందరు సహకరించాలని కోరారు.

